నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 29 మే 2024 పేజీలు 8

# ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం పోతపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న అభయాంజనేయ స్వామి కి ఆఖరి మంగళవారం సందర్భంగా ప్రత్యేక అలంకరణలు ఆకు పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని భక్తులు, గ్రామస్తులు, జువెలరీ పార్క్ వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

### నోవా కళాశాలలో నందిగామ నియోజకవర్గ

# ఎన్నికల కౌంటింగ్

### ప్రజా ప్రతినిధులతో ఆర్డీవో సమీక్ష

నందిగామ, మే 28, మేజర్ న్యూస్: అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ రవీంద్ర రావు వారి కార్యాలయము నందు పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. అంశాలపై చర్చిస్తూ జూన్ 4న 83-నందిగామ (%ాజ%) అసెంబ్లీ నియోజకవర్గం 12-విజయవాడ పార్ల మెంట్ సాధారణ ఎన్నికల కౌంటింగ్ నోవా ఇంజనీరింగ్ కళాశాల, జూపూడి గ్రామ ము, ఇబ్రహీంపట్నం మండలం నందు జరుగుతుంది అని తెలిపారు. జూన్ 6 ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుంది అని అన్నారు.నియోజకవర్గం లో గల 222 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి అసెంబ్లీ ఓట్ల లెక్కింపు నోవా ఇంజనీరింగ్ కళాశాల నందు 3 వ ఫ్లోర్ ఆడిటోరియం నందు 14 టేబుల్స్ ను ఏర్పాటు చేయడమైనది అని మ పార్లమెంట్ ఓట్ల లెక్కింపు కొరకు నోవా ఇంజనీరింగ్ కళాశాల నందు 2వ ఫ్లోర్ నందు 14 టేబుల్స్ ను ఏర్పాటు చేశారు.మొత్తం 16 రౌండ్లలో లెక్కింపు చేయబడును .పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు నాలుగు టేబుల్స్ ను ఏర్పాటు చేయడమైనది అని తెలియజేయడమైనది. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఏఆర్ఓ ల సమక్షంలో నిర్వహించబడును అని తెలిపారు.ఈ సమావేశం నందు నందిగామ నియోజకవర్గ పొలిటికల్ పార్టీ అభ్యర్థులు మరియు ప్రతినిధులు , స్వతంత్ర అభ్యర్థులు , వారి యొక్క ఏజెంట్లు , నందిగామ తహసీల్దార్ వై సరస్వతి,నందిగామ మున్సిపల్ కమీషనర్ హేమమాలిన పాల్గొన్నారు.




# పేద ప్రజలకు సంక్షేమం పరిచయం చేసిన నాయకుడు ఎన్టీఆర్

**-మాజీ మేయర్ కోనేరు శ్రీధర్**

**-కేశినేని శివనాథ్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు**

**-హాజరైన టీడిపి పార్లమెంట్ శ్రేణులు**

**-నివాళులర్పించి కేక్ కట్ చేసిన కోనేరు**

విజయవాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ స్థాపించి, ముఖ్యమంత్రి గా అన్న నందమూరి తారక రామారావు తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా దశదిశాల వ్యాప్తి చేయటమే కాకుండా, రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు పరిచయం చేశాడని మాజీ మేయర్ కోనేరు శ్రీధర్ అన్నారు. గురునానక్ కాలనీలో కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యాలయ ఆవరణలోని ఎన్టీఆర్ విగ్రహానికి ముందుగా కోనేరు శ్రీధర్, బొప్పన భవకుమార్, నరసింహాచౌదరి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన టిడిపి శ్రేణులు మధ్య కోనేరు శ్రీధర్ కేక్ కట్ చేశారు. అనంతరం కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ కృష్ణజిల్లా వాడైన ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా విజయవాడను ఎంతో అభివృద్ధి చేశాడని కొనియాడారు. కృష్ణనది పై వారధి వంతెన, విజయవాడ కొత్త బస్టాండ్ నిర్మించటంతోపాటు హెల్త్ యూనివర్శిటీ వచ్చేందుకు ఎంతో కృషి చేశారన్నారు. అన్న ఎన్టీఆర్ తన ప్రభుత్వంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు.. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించటంతో పాటు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలియజేశారు. ఢిల్లీలో తెలుగు వాడికి ఆత్మగౌరవం తెలియజేయటంతోపాటు, కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలనే సంకల్పంతోనే తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. ఎన్టీఆర్ ఆశీస్సులతో చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కాబోతున్నారని చెప్పుకొచ్చారు.

అనంతరం బొప్పన భవకుమార్ మాట్లాడుతూ పేదరికం లేని సమాజం కోసం ఎన్టీఆర్ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. పేద ప్రజలకు తెల్ల రేషన్ కార్డులు అందించి రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు వంటి గొప్ప పథకాలు ప్రజలకు చేరువ చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. ఇక సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మాదిగాని గురునాథం మాట్లాడుతూ సంక్షేమం అంటే ఎన్టీఆర్, ఎన్టీఆర్ అంటే సంక్షేమం అన్న




విధంగా పరిపాలన చేసిన ఏకైక వ్యక్తి అని కొనియాడారు. టిడిపి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే ఆలోచిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పెరుపోగు వెంకటేశ్వర్లు, సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ అధ్యక్షుడు మాదిగాని గురునాథం, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్చూరి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా సంఘం అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సొంగా సంజయ్ వర్మ, తెలుగు మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, తెలుగుదేశం సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్, నరసింహ చౌదరి, జాస్తి సాంబశివరావు, చెన్నుపాటి గాంధీ, ఎరుబోతు రమణారావు, కోణిజేటి రమేష్, పి.వి.కాంతారావు, పాలడుగు దుర్గా ప్రసాద్ ( ముద్దుల కృష్ణయ్య), పితా బుజ్జి, బబ్బూరి నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.


# కరకట్టపై అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

**-చెట్టును ఢీకొన్న కారు,రెడీమేడ్ షాపు యజమాని మృతి**

**-రాముడుపాలెం వద్ద సంఘటన అవనిగడ్డలో విషాదం**

చల్లపల్లి,మేజర్ న్యూస్ మే 28 : విజయవాడలో చదువుతున్న కుమార్తెను చూసి వస్తున్న తండ్రి మార్గమధ్యలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషాదకర సంఘటన ఇది. కృష్ణా కరకట్టపై చల్లపల్లి మండలం రాముడుపాలెం పరిధిలో సోమవారం అర్ధరాత్రి సమయంలో ఈ ఘోర ప్రమాదం జరుగగా, కారు నడుపుతున్న అవనిగడ్డకు చెందిన మోడ్రన్ రెడీమేడ్ బట్టల వ్యాపారి కోసూరు రమేష్ అక్కడికక్కడే కన్నుమూశారు. వివరాల ప్రకారం, మోపిదేవి మండలం కోసూరువారిపాలెంకు చెందిన కోసూరు రమేష్ గత కొన్నేళ్లుగా అవనిగడ్డలో స్థిరపడ్డారు. మోడ్రన్ రెడీమేడ్ బట్టలషాపు నడుపుతూ స్థానికంగా అందరికీ చిరపరచితుడు. విజయవాడ ప్రవేటు కళాశాలలో చదువుతున్న చిన్నకుమార్తె దగ్గరకు వెళ్లి తిరిగివస్తూ బట్టల దుకాణంలో కావాల్సిన దుస్తులను షాపింగ్ చేసుకుని తన కారులో కరకట్టపై అవనిగడ్డకు తిరిగివస్తున్నాడు. చల్లపల్లి మండల పరిధిలోని రాముడుపాలెం- కె. కొత్తపాలెం సరిహద్దు ప్రాంతం చేరుకునే సమయంలో కారు కుడివైపుకు వెళ్లి వేప చెట్టుకు బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో రమేష్ కంట్లో అద్దాలు గుచ్చుకుపోగా, స్టీరింగ్ నొక్కుకుపోవటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కారు వెనుక కొద్ది దూరంలో బావమరిది బాలాజీ బైక్పై వస్తుండగా, ప్రమాదం జరగటాన్ని గమనించి చూడగా అప్పటికే రమేష్ చనిపోయిఉన్నాడు. పోలీసులకు సమాచారం అందించగా, ఏఎస్ఐ పూర్ణ సంఘటనా ప్రదేశానికి చేరుకుని పోలీసు సిబ్బంది, స్థానికుల సహకారంతో మృతదేహాన్ని కారులోంచి బయటకుతీశారు. చల్లపల్లి ఎస్ఐ సిహెచ్.చిన్నబాబు సంఘటనా ప్రదేశం పరిశీలించి ప్రమాద కారణాలు తెలుసుకుని మృతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో అవనిగడ్డలో విషాదం చోటుచేసుకుంది. మృతుడు రమేష్కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె చదువు పూర్తిచేసుకుని హైదరాబాద్ లో ఉద్యోగం చేసుకుంటోంది. వీఆర్వో గొల్లపూడి రాజేంద్ర శవపంచనామా నిర్వహించగా, హెడ్కానిస్టేబుల్ ఎ.పాండురంగారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# రాబోయే పాలకులు విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**ప్రముఖ సోష్మలిస్ట్ ఆలపాటి ప్రకాష్**

మచిలీపట్నం మేజర్ న్యూస్: రాబోయే పాలకులు ఉచిత విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజా సంక్షేమానికి నిరంతరం పాటుపడాలని ప్రముఖ సోషలిస్ట్ ఆలపాటి ప్రకాష్ కోరారు. మంగళవారం స్థానిక సిరి కృష్ణ థియేటర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నూతన పాలకులు నిస్వార్థంగా నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటు పడాలని ఉచిత విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రముఖ సోషలిస్ట్ నాయకులు ఆలపాటి ప్రకాష్ అన్నారు. నూతన పాలకులు స్వార్ధ రాజకీయాలను విడనాడాలని, ప్రజా సంక్షేమానికి పాటుపడాలని అన్నారు.ప్రజలకు కావలసింది అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ కాదని ప్రజారక్షణ కొరకు విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించడమే ధ్యేయంగా నూతన ప్రభుత్వం పని చేయాలని అన్నారు. ఓటు రాజకీయాల కోసం కరెంటును ఉచితంగా ఇవ్వకండని దీనివల్ల మధ్యతరగతి కుటుంబీకులు పడే బాధలను గ్రహించండని అన్నారు.తక్షణమే పాలకులు కరెంటు చార్జీలు తగ్గించాలని కోరారు. వంటగ్యాసు నిత్యవసర వస్తువులను కొంత సబ్సిడీ ప్రభుత్వమే భరించి, దళారుల నుంచి ప్రజలను రక్షించాలని, రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేయవద్దని తెలిపారు. గవర్నమెంట్ అధికారులు ఇచ్చే సలహాలు కాకుండా, ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రజల సలహాలను వినడం నేర్చుకోవాలని ప్రజల యొక్క విజ్ఞాపనలను విని వారి అవసరాలను గుర్తించాలని అన్నారు. స్వచ్ఛమైన, పారదర్శకమైన, నీతివంతమైన పరిపాలనను ప్రజలకు అందించాలని కోరారు. పోలీసులు కూడా వారి విధులు చిత్తశుద్ధితో, నీతి నిజాయితీలతో నిర్వహించేలాగా పాలకులు చూడాలని వారి పనులకు అడ్డుపడకుండా పరిపాలన సాగించాలని పోలీస్ విధులను సక్రమంగా నిర్వహించే విధంగా ప్రజలను కాపాడాలని, పోలీస్ స్టేషన్ కి వెళ్లిన ప్రతి పౌరుడికి న్యాయం జరిగేలా చూడవలసిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరికృష్ణ థియేటర్ ప్రోప్రైటర్ వేమూరి బాలరత్నం, మాజీ జెడ్పిటిసి అంబటి కాంతారావు, చలమల శెట్టి శ్రీకృష్ణ , పుప్పాల రామాంజనేయులు, గోళ్ళ రవి చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అన్న యన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

విజయవాడరూరల్,మేజర్ న్యూస్: రూరల్ మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు (యన్టీఆర్)101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, నివాళులర్పించారు. మండల పరిధి గొల్లపూడిలో



స్థానిక ఎమ్మెల్యే కార్యలయంలో కూటమి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తెలుగు వెలుగు, తెలుగుజాతికి స్ఫూర్తి, కీర్తి అన్న ఎన్టీఆర్ జయంతి వేడుకలు మరియు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తెలుగు వెలుగు, తెలుగుజాతికి స్ఫూర్తి, కీర్తి అన్న ఎన్టీఆర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా అన్న ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. జోహార్ అన్న ఎన్టీఆర్ అంటూ నినదించారు. కేకును కట్ చేశారు.ఈ సందర్భంగా వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూక్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే, ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహా నాయకునిగా తీర్చిదిద్దాయన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళు అని,త్రికరణ శుద్ధిగా నమ్మిన మహోన్నత నేత అన్న ఎన్టీఆర్ రని అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారన్నారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారన్నారు.సంక్షేమంతో పాటే అభివృద్ధికి, పాలనా సంస్కరణలకు కూడా బాటలు వేశారన్నారు. ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడని చాటి చెప్పారన్నారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసిన ఎన్టీఆర్ అన్ని వర్గాల ప్రజల ఆత్మబంధువు అయ్యారన్నారు.పేదరికం లేని రాష్ట్రం కోసం, తెలుగు జాతి వైభవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం,ఆయన జయంతి సందర్భంగా ప్రతి అడుగూ ప్రజల కోసం అనే సంకల్పం తీసుకుందామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గౌస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి

నందిగామ, మే 28, మేజర్ న్యూస్:మండలం లోని మాగల్లు గ్రామంలో కేకే వృద్ధాశ్రమంలో ఎన్టీఆర్ 101వజయంతి జయంతి వేడుకలు టిడిపి గౌస్ సౌజన్యంతో వృద్ధులకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. గౌస్ కుటుంబ సభ్యులు, మిత్రులు ఎన్టీఆర్ గారు చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులర్పించి అనంతరం కేక్ కటింగ్ నిర్వహించారు.ఈసందర్భంగా గౌస్ మాట్లాడుతూ సినీ పరిశ్రమలో కథానాయకుడిగా ఎదురులేని మనిషి... రాజకీయాల్లో ప్రజానాయకునిగా తిరుగులేని మనిషి... వెరసి ఎన్టీఆర్ అంటే ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన అద్వితీయ చరితుడు... యుగపురుషుడు. దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అని తెలిపారు.

## తెలుగువారి ఆత్మగౌరవం ఎన్టీఆర్ : కోట వీరబాబు

చందర్లపాడు, మే 28, మేజర్ న్యూస్:తెలుగువారి ఆత్మగౌరవం, ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన మహనీయులు ఎన్టీఆర్ అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట వీరబాబు అన్నారు. చందర్లపాడు లో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్కు నివాళులర్పించి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భారీ అన్న వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ తెలుగుతనానికి



నిలువెత్తు నిదర్శనం, దేశంలో సంక్షేమపాలనకు ఆద్యులు, ఒకే ఒక జీవితం.. రెండు తిరుగులేని చరిత్రలు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో ఒక రైతుబిడ్డ సాధించిన అద్వితీయ విజయానికి ప్రతీక, అసాధ్యాలను



సుసాధ్యాలుగా మలిచిన మహాయోధులు, కారణజన్ములు, యుగపురుషులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌములు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు 101వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల సుధాకర్, సీనియర్ నాయకులు కొత్త సాంబశివరావు, బొందల రామకృష్ణ, గుత్తికొండ రాంబాబు, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు ఎన్టీఆర్


కంచికచర్ల మే 28 మేజర్ న్యూస్ చిరస్మరణీయుడు ఎన్టీఆర్ అని వక్తలు కొనియాడారు.మంగళవారం ఎన్టీఆర్ జయంతి వేడుకలు కంచికచర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కోగంటి మాట్లాడుతూ తెలుగువాడి ఖ్యాతిని నలు దిశల వ్యాప్తి చేసిన మహానేత ఎన్టీఆర్ అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా





పెను మార్పులు తీసుకొచ్చి ప్రజల్లో చైతన్యం కలిగించారన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు మొదలయ్యాయి అంటే తెలుగుదేశం పార్టీ ద్వారా ఎన్టీఆర్ తోనే ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడిన ఏకైక నాయకుడు స్వర్గీయ రామారావు అని కొనియాడారు . ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని కోగంటి కేక్ ను కట్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు, గుత్త రత్నం, నన్నపనేని నరసింహారావు ,గుర్రం రామకృష్ణ ,ఆర్.ఎస్.పి ,మోర కొండ ఏడుకొండలు, నన్నపనేని సాంబశివరావు, వేమకిషోర్,ఆల్లడి కోటేశ్వరరావు, తాడపనేని లక్ష్మణరావు,మైనార్టీ నాయకులు ఎండి అల్లి పాషా, నంబూరు నాగేశ్వరరావు, గుత్తా ఓంకార్, గుదేరంగారావు,గోగినేని అమర్నాథ్, బుడ్డి సూర్య ప్రకాష్,గుదే నరేష్ ,షేక్ షబ్బీర్,ముక్కపాటి నరసింహారావు, జనసేన నాయకులు పుప్పాల వేణుగోపాల్, వనపర్తి పద్మారావు, కొటరు దేవేంద్ర ,కొమ్మ నరేష్, కుసునూరినరసింహారావు,ఎమ్మెస్ ప్రసాద్, డాక్టర్ వీరస్వామి, షేక్ మహబూబ్ జానీ, షేక్ మస్తాన్, పఠాన్ బాజి ఖాన్, కుక్కల శ్రీనివాసరావు, వేల్పుల వెంకటరావు,ఎర్రగుర్ల రామాంజనేయ ,మందడప రామకృష్ణ, మాదాసు సురేష్, జయ రాజు ,నంబూరు దుర్గారావు, రొంపిచర్ల శ్యాము, కొల్లి కొండ్ల మోహన్ ,బాణావత్ సైదులు, బాణావత్ సుధాకర్,ఓర్సు రాజేష్, బర్రె శంకర్రావు, బర్రె వాసు, శేషం కనకరత్నం, కొండూరు శరత్, గొర్రెపాటి గాంధీ, జల్లి విల్సన్, జంపాని ప్రసాద్, షేక్ నాగుల్ మీరా, మౌల,నాగవరపు స్వామి,తోట మల్లి, బుడ్డి సురేష్, వనపర్తి వెంకటేశ్వరావు, చాప మోహన్, కొమ్మనబోయిన రాజా,కార్యకర్తలు నాయకులుపెద్దఎత్తున పాల్గొన్నారు.

## వాడవాడలా ఎన్టీఆర్కు నివాళులు

చల్లపల్లి మేజర్ న్యూస్, మే 28 : టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి



నందమూరి తారక రామారావు జయంతిని చల్లపల్లి మండలంలో మంగళవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. లక్ష్మీపురం సెంటరులో జరిగిన ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ కు నివాళులు అర్పించారు. టీడీపీ నేతలు గొరిపర్తి సుబ్బారావు, మాలెంపాటి శ్రీనివాసరావు, పర్వతనేని రామకృష్ణ, మిక్కిలినేని మధు, బోలెం నాగమణి తదితరులు పాల్గొన్నారు. చల్లపల్లి ఎన్టీఆర్ పార్కులో జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత మండవ బాలవర్ధిరావు, మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాస రావు, ఎంపీపీ కోట విజయ రాధిక, ముమ్మనేని నాని, నిడమానూరి దిలీపుమార్, జల్లూరు ప్రసాద్, రావి చిట్ట, షేక్ నబీఘోరి,



మోర్ల ప్రసాద్, పోతుమర్తి నాగమణి లతోపాటు వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. పాగోలులో టీడీపీ నేతలు మేకా వెంకటేశ్వరరావు, వేమూరి రమేష్, మేకా పెద్దబ్బాయ్, మల్లంపల్లి శివరామకృష్ణ, వకలగడ్డ శివరామకృష్ణ వీర్ల మధు తదితరులు పాల్గొన్నారు. మంగళాపురంలో వైస్ ఎంపీపీ పిట్టు వెంకటేశ్వరమ్మ, నేతలు చంద్ర వెంకటేశ్వరరావు, పరుచూరి కమలాకరరావు, రావెళ్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక మసీదు సెంటరులో జరిగిన కార్యక్రమంలో జనసేన నేత బొందలపాటి వీరబాబు, షేక్ సిలార్, రావి రాజేశ్వరరావు, తుటారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు

నందిగామ, మే 28, మేజర్ న్యూస్: పట్టణంలోని కాకాని నగర్ టిడిపి పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలుగు ప్రజల ఆత్మబంధువు అన్న ఎన్టీఆర్ అని పట్టణ పార్టీ నేతలు నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ అన్న సేవలను స్మరించుకుందామన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహా నాయకునిగా తీర్చిదిద్దాయన్నారు.




సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారని తెలిపారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారన్నారు. సంక్షేమంతో పాటే అభివృద్ధికి, పాలనా సంస్కరణలకు కూడా బాటలు వేశారని పేర్కొన్నారు. ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని చాటి చెప్పారన్నారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసిన ఎన్టీఆర్ అన్ని వర్గాల ప్రజల ఆత్మబంధువు అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ , మున్సిపల్ కౌన్సిలర్స్, సీనియర్ టిడిపి నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ సేవలు మరువలేనివి

**టిడిపి నాయకులు**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని మచిలీపట్నం సిడింబి అగ్రహారంలో ఆయన నివాసంలో పలువురు టిడిపి నాయకులు, మంగళవారం గొర్రెపాటి గోపీచంద్ ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు, మాదివాడ వెంకట నరసింహారావు, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి.వి. ఫణి కుమార్ లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న గొర్రెపాటి గోపీచంద్ లాంటి సీనియర్ నాయకుడు సేవలు మరువలేనివి అన్నారు. గొర్రెపాటి గోపీచంద్ గొర్రెపాటి భాను మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులను చదివిస్తూ పేద విద్యార్థుల భవిష్యత్తుకు కుల మతాలకు అతీతంగా బంగారు బాటలు వేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం



నుంచి ఎంతోమంది యువకులను ప్రోత్సహించి పార్టీ పరంగా కూడా యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని అన్నారు. పేదవారి కష్టం తెలిసిన గొర్రెపాటి గోపీచంద్ కు భగవంతుడు మంచి ఆయురారోగ్యాలు ఇచ్చి పేదవారికి మరింత అండగా పలు సేవా కార్యక్రమాలు చేసే శక్తిని భగవంతుడు గొర్రెపాటి గోపీచంద్ కు ఇవ్వాలని గొర్రెపాటి గోపీచంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు అభినందనలు తెలియజేయడం జరుగుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పి.వి. ఫణి కుమార్, మాదివాడ వెంకట నరసింహారావు లతోపాటుగా గంజాల రవికుమార్, కొనకళ్ళ భాను, బత్తిన అగస్త్యేశ్వర రావు, కే అరుణ్ కుమార్, టంకాల రమణ, కోమటి వెంకటేశ్వరరావు, హుస్సేన్ తదితరులతో పాటుగా టిడిపి లీగల్ సెల్ నాయకులు, కొనకళ్ళ రాధాకృష్ణ, అద్దేపల్లి నిరంజనరావు తదితరులు పాల్గొని టిడిపి సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ జన్మదినం సందర్భంగా ఆయనను సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# ఇన్పుట్ సబ్సిడీ నిధుల దారి మళ్లింపు పై నాకు ఎటువంటి సంబంధం లేదు

**యార్లగడ్డ నాగమల్లేశ్వరరావు ఆవేదన**

పెడన, మేజర్ న్యూస్‌బీ ఇటీవల రైతుల ఖాతాలలో వ్యవసాయ శాఖ అధికారులు జమ చేయవలసినటువంటి ఇన్పుట్ సబ్సిడీ నిధులు దారి మళ్ళిన విషయం తెలిసిందే, అయితే దీనిపై ప్రధాన ఆరోపణ ఎదుర్కొంటున్న యార్లగడ్డ నాగమల్లేశ్వరరావు నాకు ఎటువంటి సంబంధం లేదని నేను ఒక న్యూట్రిషన్ ఉద్యోగం వేరొక ఊర్లో చేసుకుంటున్నానని అప్పుడప్పుడు వ్యవసాయ శాఖ కార్యాలయానికి వచ్చినంత మాత్రాన నాపై రైతుల




ఇన్పుట్ సబ్సిడీ నిధుల గోల్మాల్ వ్యవహారాన్ని నాపై వేయటం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారి న్యూట్రిషన్ కు సంబంధించిన పుడ్డు వాడటంతో అతనికి నాకు పరిచయాలు ఏర్పడి కార్యాలయానికి వచ్చి న్యూట్రిషన్ సంబంధించిన సలహాలు సూచనలు ఇస్తున్నానే తప్ప నాపై నిరాహార ఆరోపణలు చేస్తున్నారని నేను ఇక్కడ ఎటువంటి కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేయడం లేదని ఇక్కడ ఉద్యోగిని కాదని వాపోతున్నాడు .ఈ నిధుల గోల్మాల్ వెనక కొంత రాజకీయ ప్రమేయం ఉండడంతో నాపై వ్యక్తిగత కక్షలో ఉన్న కొంతమంది నిరాధార ఆరోపణలు చేస్తున్నారని దీనిని లీగల్ గా ఎదుర్కొంటానని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలిసేలా ఉండేందుకే ఈ పత్రిక సమావేశం ఏర్పాటు చేశానని అన్నారు.

# రజీమ్ మాస్టర్ మృతి పార్టీకి తీరని లోటు-మొండితోక జగన్ మోహన్ రావు

కంచికచర్ల మే 28 మేజర్ న్యూస్:పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక దీక్ష జూనియర్ కళాశాల అధినేత షేక్ రజీమ్ మాష్టారు ఆకస్మిక మృతి పార్టీకి తీరని



లోటనిశాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు తెలిపారు. షేక్ రజీమ్ మాష్టారు (48) మంగళవారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని శాసనసభ్యులు సందర్శించి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంకిత భావంతో, చిత్తశుద్ధితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు.



కళాశాల అధ్యాపకులుగా కెరీర్ ప్రారంభించిన రజీమ్ మాస్టర్ కొంతకాలం కేతన కొండలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేశారు. స్వశక్తితో అంచలంచలుగా ఎదిగి స్నేహితులతో కలిసి కంచికచర్లలో దీక్ష జూనియర్ కళాశాల స్థాపించారు. కళాశాల అభివృద్ధి ఎన లేని కృషి చేసిన ఆయన కళాశాలను ఉన్నత స్థితి లోకి తీసుకు వచ్చి ఎందరికో ఆదర్శంగా నిలి చారు. రజీమ్ మృతి వార్త తెలుసుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు, వివిధ పార్టీల నాయకులు, వివిధ కళాశాల యజమానులు, అధ్యాపకులు, ముస్లిం పెద్దలు పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులర్పించారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు రజీమ్ అంతిమయాత్రలో పాల్గొని వారి స్నేహభావాన్ని చాటి ఘన నివాళులర్పించారు.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా వృద్ధులకు అన్న వితరణ

నందిగామ, మే 28, మేజర్ న్యూస్: మండలంలోని లచ్చపాలెం గ్రామంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా టిడిపి గౌస్ సౌజన్యంతో వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధుల



సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రదాత ఎన్టీఆర్ అని పేద ప్రజల ఆశాజ్యోతి చరిత్రలో ఎన్టీ రామారావు సుస్థిర స్థానాన్ని పొందారన్నారు. సినిమా రంగంలో ఎన్నో విభిన్న పాత్రలకు జీవం పోసి విశ్వ విఖ్యాత నటసార్వభౌముడుగా, ఆంధ్రప్రదేశ్ అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేయించుకున్నారన్నారులి. తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగునాట రాజకీయ చైతన్యం తెచ్చి, తెలుగుదేశం పార్టీ స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారన్నారు.సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు, అని భావించి పేద ప్రజల సంక్షేమ రాజ్యానికి బాటలు వేసిన ఎన్టీఆర్ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలి పోయారన్నారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎన్టీఆర్ అభిమాన సంఘ ఉపాధ్యక్షులు వడ్డెల్లి సాంబశివరావు, సీనియర్ టిడిపి నాయకులు కొండూరు వెంకటరమణ, ఏపూరి నాగేశ్వరరావు, తోట చర్ల నాగేశ్వరరావు, తోటకూర సూర్యనారాయణ, గర్మిడి సురేష్, నాగ శ్రీను తదితరులు పాల్గొని ఆ కారణజన్ముడి శత జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు.

## ఓట్ల లెక్కింపునకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా

# రూమ్ లను కేటాయించారు

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : కృష్ణాజిల్లాకు సంబంధించి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలైన ఓట్లను జూన్ 4న కృష్ణా విశ్వవిద్యాలయంలో లెక్కించనున్నారు. ఓట్ల లెక్కింపుకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రూమ్



లను కేటాయించారు. రూమ్ నెం.301ఎ: గన్నవరం అసెంబ్లీ, రూమ్ నెం.101ఎ: గుడివాడ, రూమ్ నెం.134ఎ: పెడన, రూమ్‌నెం.118ఎ : మచిలీపట్నం, రూమ్‌నెం. 322బి : అవనిగడ్డ, రూమ్‌నెం.129ఎ: పామర్రు, రూమ్‌నెం.201ఎ: పెనమలూరు.

## సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

మొవ్వ మేజర్ న్యూస్: మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఖరీఫ్ సీజన్ కు ముందస్తుగా పొలాల్లో పచ్చిరొట్ట వేసేందుకు గాను ప్రభుత్వం 50% సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు మండలంలోని ఆయా గ్రామాల్లో గల రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు అందు బాటులో ఉంచడం జరిగింది. జీలగా, జనుము, పిల్లి పెసర విత్తనాలు 50% రాయితీపై రైతు లకు అందించేందుకు వ్యవ సాయ శాఖ అధికారులు సిద్ధం చేశారు. అందులో భాగంగా మంగళవారం కూచిపూడి రైతు భరోసా కేంద్రంలో



రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కే శివప్రసాద్, వి. వి. ఏ కుమార్ సోమేశ్వర్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ కి ఘన నివాళులర్పించిన బూరగడ్డ

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : హైదరాబాదు టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ 101వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ



కేక్ కట్ చేశారు. తెలుగు ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలను ఈ సందర్భంగా మరోసారి మననం చేసుకున్నారు.

## హద్దు దాటి మీరితే కఠినంగా వ్యవహరిస్తాం

**సిఐ సతీష్**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో హద్దు మీరి ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని చిలకలపూడి సీఐ సతీష్ హెచ్చరించారు. సోమవారం సాయంత్రం స్థానిక



10వ డివిజన్ లో వివిధ వర్గాల ప్రజలతో సమావేశమైన ఆయన శాంతిభద్రతలపై సమీక్షించారు. 144 సెక్షన్, పోలీస్ 30 అమలులో ఉన్న నేపథ్యంలో ఎటువంటి ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు లేవన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## గన్నవరం లో ఘనంగా ఎన్టీఆర్ కు జయంతి నివాళులు

గన్నవరం,మే28,మేజర్‌న్యూస్:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అద్యక్షులు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి జయంతి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గన్నవరం టౌన్ టిడిపి అద్యక్షులు, జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిదులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

నందిగామ, మే 28, మేజర్ న్యూస్: మండలంలో నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కంచెల, ఐతవరం, అంబారుపేట కొండూరు, తోర్రగుంటపాడు గ్రామాల్లో టిడిపి మండల అధ్యక్షులు వీరంకి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, మాజీ ఎంపీపీ మన్నెం కళావతి, సర్పంచ్ చెరుకూరి హైమారావు, గర్మిడి సురేష్ తదితరులు పాల్గొని ఎన్టీఆర్ కు పూలమాలలు వేసిన వాళ్ల అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఎన్టీఆర్ ఘనతను తెలియజేశారు. పలు గ్రామాల్లో పులిహార పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

